




Regd.No : AP-03-0000025

# సింహాగర్జన

www.simhagarjana.com






ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 579 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర 08 శనివారం నవంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం


ప్రజల చేతిలో

# పల్లె రహదారుల సమాచారం

- త్వరలో అందుబాటులోకి 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం'
- పైలెట్ ప్రాజెక్టుగా అడవి తల్లి బాటకు అనుసంధానం
- సాస్కీ నిధులతో పల్లె పండగ 2.0
- క్షేత్ర స్థాయి పర్యటనలతో జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పనుల పరిశీలన
- స్వచ్ఛ జలం.. గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి ప్రధమ ప్రాధాన్యం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2





అమరావతి, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాండ్ర, నవంబర్ 07 : ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతలలో ఒకటైన భారతదేశం, బహుళత్వం మరియు సహజీవనానికి జీవంతమైన ఉదాహరణగా నిలుస్తోంది. ఐక్యత వైవిధ్యాన్ని తుడిచివేయదు, వైవిధ్యం ఐక్యతను విభజించదు అనే సూత్రాన్ని ప్రతిదినం జీవన విధానంగా 2

# భారతదేశ బహుళత్వం : వైవిధ్యంలో ఐక్యత, ఐక్యతలో వైవిధ్యం, ఇదే దేశ గొప్పతనం






# గ్రహణం వీడాలి.. కేసీఆర్ రావాలి:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి, ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి పట్టిన గ్రహణం వీడాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఈరోజు తన ఎక్స్ ఖాతాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా కొనసాగిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ పదేళ్లలో ఐటీ, ఫార్మా సహా అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తాయని, శాంతిభద్రతల పరిరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు ప్రతీ అంశంలోనూ తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందని పేర్కొన్నారు. ఆ అభివృద్ధి ఫలాలు నగరంలోని ప్రతి పౌరుడికీ అందాయని, హైదరాబాద్ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టామని ఆయన కొనియాడారు. అయితే, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం కీర్తి మసకబారిందని కేటీఆర్ విమర్శించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. "రాష్ట్రానికి, హైదరాబాదుకు పట్టిన ఈ గ్రహణం వీడాలి. మళ్లీ కేసీఆర్ రావాలి" అంటూ తన పోస్టులో పేర్కొన్నారు.






# ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం

మంగళగిరి, సింహగర్జన సంపాదకుడు, డా సునీల్ కుమార్ యాంగ్ర, నవంబర్ 07 : పల్లె ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్ర పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అడవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాస్కి నిధులకు అనుమతుల స్టేటస్ గురించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూత్రప్రాయంగా ఆమోదించారని, ఆర్థిక శాఖ నుంచి సమ్మతి రావాల్సి ఉందన్నారు. ఈ అంశంపై తక్షణం ఆర్థిక శాఖతో చర్చించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి రావాలి. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ సాంకేతికత ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో ఆ విధమైన వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో అందుకు సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో అర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంచుకుని ఈ సిస్టంకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో పనుల పరోగతిని పరిశీలించే అవకాశం కలుగుతుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే తమ ఉద్దేశం అన్నారు.

**- అడవి తల్లిబాట పట్ల అలసత్వం వద్దు**

గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనబడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించాం. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయండి. ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోండి. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలి.

**- పల్లె పండగ 2.0ని పట్టాలెక్కిద్దాం**

పల్లె పండగ 2.0 కోసం సాస్కీ నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలి. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలి. రూ.2,123 కోట్ల సాస్కీ నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలి.

**- త్వరలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి**

పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మినష్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నాం. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలి. నీటి నాణ్యత పక్కాగా ఉండాలి. అదే అందరి ప్రధమ బాధ్యత కావాలి. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించాలని నిర్ణయించాం. 17వ తేదీ తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనుల్లో పురోగతి, ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తాను. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించాం.

**- మార్చినాటికి కోటి మందికి స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలు**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు వెళ్లాలి. స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5,847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తాం. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు నిర్ధేశించాం. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలి. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలి. క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫోటోతో కూడిన పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. మన ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తాం. రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తాం. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, సర్వే విభాగం కార్యదర్శి కూర్మనాథ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన చీఫ్ ఇంజినీర్ బాలూ నాయక్, గాయత్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

SPECIAL
సింహగర్జన ప్రత్యేకము
News of the Day

# బీహార్ ప్రజల మోదీ భక్తి
# మనం నేర్చుకోవాల్సిన విలువ:
## -డా. కాశెట్టి కుమార్



**సింహగర్జన న్యూస్ ప్రత్యేక నివేదిక (డా. కాశెట్టి కుమార్ గారి అభిప్రాయం వ్యక్తిగతమైనది. ఇది ఆయన సామాజిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తు ంది.)**

**సింహగర్జన ప్రత్యేకం :**

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : "బీహార్ ప్రజలు మోదీ గారిని నాయకుడిగా కాదు, దేశ సేవకుడిగా, ధర్మ పరిరక్షకుడిగా చూస్తున్నారు. వారి అభిమానంలో ఒక ఆత్మీయత, ఒక విశ్వాసం ఉంది. ఇది మన తెలుగు రాష్ట్రాల హిందువులకు ఆదర్శం కావాలి" అని 'కౌ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు, సామాజిక సేవకుడు డా. కాశెట్టి కుమార్ గారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ "దేశం నేడు ధర్మపరంగా, సాంస్కృతికంగా ఒక మార్పు దశలో ఉంది. కానీ దురదృష్టవశాత్తూ మన రాష్ట్రాల్లో హిందువులలో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం తగ్గిపోతున్నాయి. హిందువులే తమ ధర్మం, దేవుళ్లు, సంస్కృతి మీద విమర్శలు చేయడం ఒక ప్రమాదకర ధోరణి" అని హెచ్చరించారు.

" హిందువుగా పుట్టడం గొప్ప విషయం కాదుబీ హిందుత్వాన్ని గౌరవించడం గొప్పతనం."

డా. కుమార్ గారు అభిప్రాయపడ్డారు

1. మతనిరపేక్షత పేరుతో హిందువులను తక్కువ చేయడం,
2. ప్రభుత్వాలు దేవాలయాల ఆస్తులపై నియంత్రణ సాధించడం,
3. దేశ సరిహద్దులను దాటిన వర్గాలను ఓట్ల కోసం సమర్థించడం ၊ ఇవన్నీ మన ఆధ్యాత్మిక సంస్కృతికి ముప్పు.

అదే సమయంలో ఆయన స్పష్టం చేశారు ၊ " ఇది ఎవరి మీద ద్వేషం కాదు. కానీ మన విలువలు, మన ధర్మం పట్ల గౌరవం చూపించకపోతే, భవిష్యత్తులో మన సంతతి మతరహిత సమాజంలో దారి తప్పిపోతుంది."

"మోదీ గారిని దేవుడిగా చూడమని కాదు, ఆయన సేవాభావం మనలో ఉండాలని కోరుతున్నాను." డా. కాశెట్టి కుమార్ అన్నారు

"హిందువుగా మన బాధ్యత ధర్మరక్షణ. అది మతం కాదు, మన సాంస్కృతిక స్వరూపం. బీహార్ ప్రజల మాదిరి భక్తి, గౌరవం, ఆత్మవిశ్వాసం మన తెలుగు భూమిలో మళ్లీ పుడితేనే భారతం పునర్జీవిస్తుంది."




# సత్యనారాయణకు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టీలు తోపుడు బండి వితరణ

తాళ్లరేవు, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : గాడిమొగ పంచాయితీ గోపాలపురం వాస్తవ్యుడు దడాల సత్యనారాయణ అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న సత్యనారాయణకు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టీలు తోపుడు బండిని అందజేశారు. సత్యనారాయణ 2015లో యాక్సిడెంట్ కారణంగా అంగవైకల్యుడు అయ్యాడు. ఈయనకు ఆరోగ్యం కొరకు రిలయన్స్ మందులు మరియు కొంత ఆర్థిక సహాయం చేసి ఉన్నారు. ఈయన ఏ రకమైన పనులు చేసుకోలేక.. స్థానికంగా ఉన్న పాఠశాల వద్ద చాక్లెట్లు, బిస్కెట్లు వంటి చిన్న చిన్న తినుబండారాలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. ఇది గమనించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సిఎస్ఆర్ ప్రతినిధి పి.సుబ్రహ్మణ్యం ఈయనకు స్టీల్ తోపుడు బండి అందజేశారు. దీనివలన ఈయనకు జీవనోపాధి మెరుగుపడుతుందని ఉద్దేశంతో బండి ఇచ్చామని సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.యు.ఎస్.కె ఈశ్వరి, కాంట్రాక్టర్ నల్లి బాలకృష్ణ, దడాల శ్రీనివాస్, నల్లి గంగాధర్ రావు, ఆశా వర్కర్లు, మోర్త దుర్గాభవాని, కొప్పాడ ముల్లమ్మ తదితరులు పాల్గొన్నారు. బండి ఇచ్చిన రిలయన్స్ సిఎస్ఆర్ ప్రతినిధి పి.సుబ్రహ్మణ్యంకు దడాల సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపాడు.

# భారతదేశ బహుళత్వం : వైవిధ్యంలో ఐక్యత, ఐక్యతలో వైవిధ్యం, ఇదే దేశ గొప్పతనం

అమరావతి, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాంగ్ర, నవంబర్ 07 : ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతలలో ఒకటైన భారతదేశం, బహుళత్వం మరియు సహజీవనానికి జీవంతమైన ఉదాహరణగా నిలుస్తోంది. ఐక్యత వైవిధ్యాన్ని తుడిచివేయదు, వైవిధ్యం ఐక్యతను విభజించదు అనే సూత్రాన్ని ప్రతిదినం జీవన విధానంగా మార్చుకున్న భారతీయ సమాజం, మానవతా విలువలు మరియు పరస్పర గౌరవం మీద ఆధారపడి ఉంటుంది. మంచుతో కప్పబడిన హిమాలయాల నుండి తమిళనాడు తీరాల వరకూ, ఢిల్లీలోని సూఫీ దర్గాలు నుండి లడఖ్ బౌద్ధ మఠాల వరకు, ఈ నేల ప్రతి అణువూ సహజీవనం, స్నేహభావం, ఆధ్యాత్మిక సమైక్యతా రాగం వినిపిస్తుంది. భారతదేశ బహుళత్వం కొత్తగా పుట్టిన భావన కాదు, ఇది వేల సంవత్సరాల నాగరికతా విలువలకు మూలం. ఏకం సత్ విప్రా బహుధా వదంతి అనే వేదమంత్రం సత్యం ఒక్కటే, జ్ఞానులు దానిని అనేక విధాలుగా వర్ణిస్తారు అని చెప్పబడింది. ఈ నేల యొక్క ఆత్మ. శతాబ్దాలుగా ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన వ్యాపారులు, యాత్రికులు, శరణార్థులు, ఆలోచనాపరులను భారతదేశం ఆత్మీయంగా ఆహ్వానించింది. వారి విశ్వాసాలు, సంస్కృతులు ఈ నేలలో స్వేచ్ఛగా వికసించాయి అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, జైనులు, బౌద్ధులు, యూదులు అందరూ ఒకే నేలపై శాంతియుతంగా సహజీవనం చేస్తూ, పరస్పరం సాంస్కృతిక సంపదలను పంచుకున్నారు. ఫలితంగా, నేడు మన భాషలు, సంగీతం, వంటకాలు, పండుగలు ఈ సహజీవన వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ దర్గాలో అన్ని మతాలవారు కలసి ఖవ్వాలీలు వింటారు. హిందూ ముస్లిం శిల్పుల కలయికతో నిలిచిన తాజ్‌మహల్ నేటి సహజీవనానికి అద్భుత చిహ్నంగా నిలిచింది. కేరళలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కలసి రూపొందించిన కళారూపాలు, వారణాసిలో ఆలయ ఘంటారావాలు మరియు మసీదు అజాన్ సమన్వయంగా వినిపించడం, పంజాబ్‌లో సిక్కు లంగర్లలో అన్ని మతాలవారికి ఉచిత భోజనం, ఇవన్నీ భారతీయ సమాజం యొక్క గుండె చప్పుడు. భారతీయ చరిత్ర పరస్పర సుసంపన్నతకు నిదర్శనం. సంస్కృతం, పర్షియన్ భాషల సంగమం ఉర్దూకు జన్మనిచ్చింది. పర్షియన్ ప్రభావం భారతీయ వాస్తు శిల్పంలో ప్రతిఫలించింది. భక్తి సూఫీ ఉద్యమాలు మతం, జాతిని దాటి ప్రేమను బోధించాయి. కబీర్, గురు నానక్, ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ వంటి మహోన్నత వ్యక్తులు మానవత్వమే పరమావధిగా ఉపదేశించారు. భారతదేశం పండుగల దేశం. దీపావళి, ఈద్, క్రిస్మస్, ఓణం, పొంగల్, హోలీ వంటి పండుగలను అన్ని మతాల ప్రజలు కలిసి జరుపుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈద్ రోజున హిందూ కుటుంబాలు బిరియాని సేమియాలు సేవిస్తారు. దీపావళి రోజున ముస్లింలు తమ పొరుగువారితో దీపాలు వెలిగిస్తారు. ఇదే భారతదేశం యొక్క మానవతా బలం. భారతదేశ బహుళత్వం కళల్లో, సాహిత్యంలో, వంటకాలలో ప్రతిఫలిస్తుంది. సితార్, తబలా, గజల్‌లలో విభిన్న సంప్రదాయాల నినాదం వినిపిస్తుంది. మీర్, గాలిబ్, కాళిదాసు నుండి ఆధునిక రచయితల వరకు, ప్రతి ఒక్కరూ భారతీయతను వివిధ కోణాల్లో వ్యక్తపరిచారు. మొఘలాయ్ బిర్యానీ, గోవా చేపల కూర, గుజరాతీ ధోక్లా, ప్రతి వంటకం సంస్కృతుల సంగమాన్ని ప్రతిబింబిస్తుంది. 1950లో అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం ఈ బహుళత్వ స్ఫూర్తికి చట్టబద్ధతను ఇచ్చింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలోని రాజ్యాంగ నిర్మాతలు, భారతదేశ బలం ఏకరూపతను తీర్చిదిద్దారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు, గౌరవాన్ని ఇచ్చింది. అప్పుడప్పుడు సామాజిక విభజనలు లేదా తప్పుడు ప్రచారాలు ఈ సామరస్యాన్ని పరీక్షిస్తున్నా, భారతీయ ప్రజల హృదయంలో సహజీవన విలువలు చిరస్థాయిగా ఉన్నాయి. ప్రతి భారతీయుడు సంభాషణ, సహనం, సానుభూతి విలువలను కాపాడటం ద్వారా ఈ వారసత్వాన్ని నిలబెట్టాలి. భారతదేశ బహుళత్వం అంటే కేవలం కలిసి జీవించడం కాదు పరస్పర గౌరవ మర్యాదలు ఇచ్చిపుచ్చుకోవాలి. కలిసి మెలిసి జీవించడం ఇదే భారతీయత సారాంశం అని మరవకూడదు



## శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో ఘనంగా 150 వసంతాల వందేమాతరం



అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి నిర్వహణలో ఉన్న శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతర గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులు మరియు అధ్యాపకులచే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 10 గంటలకు విద్యార్థులు మరియు అధ్యాపకులుచే వందేమాతర గేయాన్ని ముక్తకంఠంతో ఆలపించడం జరిగింది. తర్వాత కళాశాల ప్రిన్సిపల్ జి.వెంకట్ విద్యార్థులను ఉద్దేశించి వందేమాతర గేయం భారత జాతిని ఏ విధంగా మేలుకొల్పిందో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ అక్టోబర్ 26న  మన్ కీబాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతరం యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అలాగే బకించందర్ చటర్జీ యొక్క నవల ఆనందమఠం గురించి వివరించడం జరిగింది. అలాగే జాతీయ ఉద్యమంలో వందేమాతరం యొక్క పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే వందేమాతరం 150 అనే వలయాకారమున ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత అధ్యాపకులు ఎం.కొండబాబు అలాగే ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. వారితో పాటుగా ఎన్ఎస్ఎస్ పిఓలు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని  విజయవంతంగా నిర్వహించారు.

## అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా బేటి బచావో-బేటి పడావో అవగాహన కార్యక్రమం



జగ్గంపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా బేటి బచావో %-% బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట హై స్కూల్ విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు. జగ్గంపేట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్రస్థాయి కార్యక్రమంలో విద్యార్థులు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్, ఫైర్ స్టేషన్, వ్యవసాయ శాఖ, సిహెచ్సిలను సందర్శించి ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎలా చేరుతున్నాయి, అధికారులు పారదర్శకంగా ఎలా పనిచేస్తున్నారు అనే అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ సోషల్ సబ్జెక్ట్ పాఠ్యాంశాలను వాస్తవికతతో అనుసంధానం చేసుకునే అవకాశాన్ని పొందారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడి పిఓ పూర్ణిమ మరియు ఐసిడి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర నినాదం వందేమాతరం

**- మరో వెయ్యేళ్ళయినా వందేమాతరం స్ఫూర్తి రగులుతూనే ఉంటుంది**

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**




కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : మరో వెయ్యేళ్ళు గడిచినా భారతీయుల్లో వందేమాతరం గీతం స్ఫూర్తి అలాగే నిల్చి ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతాన్ని బకించంద్ర ఛటర్జీ రచించి శుక్రవారానికి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో వాడపాలెం పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వాడి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన స్వాతంత్ర్య సమర నినాదం వందేమాతరం అని కొనియాడారు. 1875 నవంబర్ 7వ తేదీన ఈ గీతాన్ని బంకించంద్ర చటర్జీ రచించారని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరం గీతాన్ని జనగణమనతో సమానంగా గౌరవిస్తూ జాతీయ గీతంగా గౌరవించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని నేడు మనం  జరుపుకుంటున్నారన్నారు.

## వీధి కుక్క దాడి.. ఒకరికి తీవ్ర గాయాలు



ఉమ్మడి మెదక్ జిల్లా, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : మెదక్ జిల్లా నార్సింగ్ మండలంలో అదే మండలానికి చెందిన కూరకుల నందకిషోర్ పైవీధి కుక్కల దాడి చేశాయి. అలాగే మరో ముగ్గురిపై వీధి కుక్కలు కరవడం జరిగింది. స్థానికులు విధి కుక్కలను తరిమికొట్టారు. నందకిషోర్ తో పాటు ముగ్గురిని వీధి కుక్క కరిచినట్లు స్థానికులు తెలిపారు. కూరాకుల నందకిషోర్ ఎస్.బి.ఐ బ్యాంక్ పక్కన ఉన్న తన స్నేహితుడి వద్ద నోటుబుక్స్ తీసుకొని వస్తుండగా కుక్క దాడి చేసి గాయపరిచింది. అతన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.

## విద్యుత్ స్తంభాల మార్పు పనులు వేగంగా పూర్తిచేయాలి

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : రహదారి విస్తరణ పనుల్లో భాగంగా చేపడుతున్న విద్యుత్ స్తంభాల మార్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. వాడపాలెం %-% కొత్తపేట రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పు (లైన్ షిఫ్టింగ్) పనులకు శుక్రవారం ఆయన, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నూతన స్తంభం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి

**- బాలికోన్నత పాఠశాలలో గీతాలాపన చేసిన బిజెపి నాయకులు**



మండపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండపేట బాలికోన్నత పాఠశాలలో బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ఆనాడు వందేమాత గేయ రచయిత బకింగ్ చంద్ర చటర్జీ ఉపాధ్యాయ దేశంలో శాంతియుతం స్వాతంత్రం రావలనే ఉద్దేశ్యంతో ఆ పాఠను రచిచడం జరిగిందన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75సం?లు పూర్తి అగుచున్న కూడా మనలో ఐఖ్యత కోరవడిందనేది మన దేశ ప్రజలను ఐక్య పరచడం కోసం ప్రధాని నరేంద్రమోడీ ఈ కార్యక్రమానికి పిలుపును ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం బాలికోన్నత పాఠశాలలో బిజెపి నాయకులు పాల్గొని గీతాలాపన చేశారు. బాలబాలికలతో కలసి ఐక్యతను చాటి మన దేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని అన్నారు. ఈనాటి బాలలే రేపటి పౌరులు అనే ఉద్దేశ్యంతో బాలలికలలో దేశం పట్ల గౌరవాన్ని, ప్రేమను ప్రేరేణ కల్పించడం కోసం ఆనాడు గాంధీ మహాత్ముడు స్వదేశీ వస్తువులనే వాడిండి వీదేశీ వస్తువలను బహిష్కరించండి అని చెప్పని వాక్యన్ని కూడా ఈనాడు ఆత్మ నిర్మల్ భారత్లో భాగంగా దేశ ప్రజలందరూ స్వదేశీ వస్తువులను వాడడం వలన మన దేశ ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని, అలాగే ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించగలగుతామని తెలిపారు. మన పొరుగు దేశం జపాన్ ప్రపంచయుద్ధంలో నాసినమై 20సం?లలో అని తక్కువ సమయంలోనే ప్రపంచంలో టెక్నాజీలో 2వ స్థానంలో ఉందనే విషయాన్ని గుర్తించుకోవాలని దేశప్రజలకు ఆయన పిలుపును ఇచ్చారు. మన పాలకులు చేసి తప్పిదాలను సరిదిద్దుతూ దేశప్రజలను ఐక్యతగా ఉంటే ఎంతటి విత్కర పరిస్థితులైనా ఎదుర్కోవచ్చని అలాగే కరోనా కలంలో ప్రజల ఐక్యత వలనే మరణాల సంఖ్యను తగ్గించగలిగామని, ఆపరేషన్ సిందూర్ను కూడా విజయవంతం చేయగలిగామని, యోగాను ప్రపంచ దేశాలకు పరిచయం చేసి ఘనత మోడీకే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఈఒ మరియు పట్టణ పట్టణ అధ్యక్షడు నాళం ఫణిప్రకాష్, బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, కోటిపల్లి సాయిరామ్, గొడవర్తి రామచంద్రరావు, పట్టణ ప్రదానకార్యదర్శి కోటిపల్లి కృష్ణమాచార్యులు, బండారు సూరిబాబు, పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దుల సుబ్బారావు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ డిపో బస్సుకు ప్రమాదం

**- ఆరాంఘర్ చౌరస్తా దగ్గర రోడ్డు ప్రమాదం**
**- షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును**
**- వెనుక నుంచి ఢీకొట్టిన డీసీఎం.. పలువురికి గాయాలు**

షాద్ నగర్, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే చేవెళ్ల బస్సు-టిప్పర్ ప్రమాదం మిగిల్చిన విషాదం మరువక ముందే మరికొందరు డ్రైవర్లు.. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ లో ఆర్టీసీ బస్సును వెనుక నుంచి డీసీఎం ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా దగ్గర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులోని ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్, కండక్టర్ల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## పాలంగి గ్రామ సచివాలయం లో ఘనంగా వందేమాతరం గేయం ఆలాపన




ఉండ్రాజవరం, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 07 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తుడు బకిం చంద్ర ఛటర్జీ రచించిన "వందేమాతరం" గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిని ఇచ్చిందని రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్, గేయ రచయిత కోట రామ ప్రసాద్ వివరించారు. బకిం చంద్ర ఛటర్జీ "వందేమాతరం" గేయం రచించి నూట ఏభై సంవత్సరాలు నిండిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు యావత్ భారత దేశంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం పది గంటలకు పాలంగి గ్రామ సచివాలయంలో  సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కోట రామప్రసాద్ పాల్గొని వందేమాతరం గేయం యొక్క ప్రాముఖ్యత వివరించారు. అనంతరం గ్రామ సచివాలయం కార్యదర్శి మహమ్మద్ హసన్ జానీ, స్థానిక రెండవ నెంబర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల  విద్యార్థులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, పుర ప్రజలు అందరూ కలిసి వందేమాతరం గేయం ఆలపించారు.




# తారక్ లో మార్పు సినిమా కోసమేనా?



గతకొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చల్లో మునిగిపోయారు. దానికి ప్రధాన కారణం ఆయన కొత్త లుక్! ఇటీవల తారక్ హాజరైన కొన్ని ఈవెంట్లలో ఆయన లుక్స్ వైరల్ అయ్యాయి. అందులో ఆయన చాలా సన్నగా కనిపించారు. దీనిని చూసి ఫ్యాన్స్? ఆశ్చర్యపోతూనే కొంత ఆందోళన కూడా వ్యక్తం చేశారు. చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో “ఎందుకు తారక్ ఇంత లీన్‌గా కనిపిస్తున్నారు?” “ఈ మార్పు సినిమా కోసమేనా?” అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం తారక్ ప్రశాంత్?నీల్?తో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. తారక్ లుక్?ను దగ్గరుండి డిజైన్ చేయించుకుంటున్నారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ప్రశాంత్ పర్యవేక్షనలో డిజైనర్ తారక్ లుక్?ను ట్రిమ్ చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఇంకో షెడ్యూల్ షురూ కానున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపించనున్నారని సమాచారం. అతని స్టైలింగ్, బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఈ సినిమాకే పరిమితమని టీమ్ చెబుతోంది. అభిమానులు కూడా ఇప్పుడు ఈ కొత్త లుక్ వెనక దాగి ఉన్న సర్‌ప్రైజ్ ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.







# బుల్లితెర అవార్డ్స్ ఒక పెద్ద పండగ రాబోతోంది!

తెలుగు టెలివిజన్ ప్రపంచం అంతా ఒక్కచోట చేరబోతోంది. అభిమానుల మదిలో చిరస్మరణీయంగా నిలిచే విబి ఎంటర్టైన్మెంట్స్ బుల్లితెర అవార్డ్స్ త్వరలో ఘనంగా జరగబోతున్నాయి!

మీ ఇష్టమైన నటులు, నటీమణులు, యాంకర్స్, కామెడీ స్టార్స్ అందరూ ఒకే వేదికపై!

వినోదం, సంగీతం, నాట్యం – అన్నీ కలిసిన ఒక పెద్ద పండగ!

ఈ అద్భుత వేడుకకు వచ్చిన %a% రాబోవు స్పాన్సర్ లకు విబి ఎంటర్టైన్మెంట్స్ వ్యవస్థాపకులు శ్రీ విష్ణు బొప్పన ప్రత్యేక ధన్యవాదాలతో ఆహ్వానం పలికారు.

త్వరలోనే తేదీ – స్థలం వివరాలు ప్రకటించబడతాయి.

సిద్ధంగా ఉండండి – బుల్లితెర అవార్డ్స్ పండగ మొదలవ్వబోతోంది!

మరిన్ని వివరాలకు సంప్రదించండి : 80085 06896.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com